క్లుప్తంగా

చరిత్ర హీనులుగా మిగులుతారు


షట్టర్ బాషా

ధవళేశ్వరం: టీడీపీలో ఉన్న మైనార్టీ నాయకులు చరిత్ర హీనులుగా మిగులుతారని జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ మొహమ్మద్ కరీం బాషా (షట్టర్ బాషా) విమర్శించారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. మాయమాటలతో ముస్లిం సమాజాన్ని మభ్య పెట్టేందుకు టీడీపీ నేతలు చేసిన ప్రయత్నాలను ముస్లిం సమాజం గుర్తించిందన్నారు. కేంద్రంలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు నాయుడు వక్ఫ్ బిల్లుకు మద్దతు ఇవ్వడం ద్వారా ముస్లింలపై వారి వైఖరి తేటతెల్లం అయ్యిందన్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి


మాట్లాడుతున్న ఎంపీ పురందేశ్వరి

రాజమహేంద్రవరం సిటీ: బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రధాని నరేంద్రమోదీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పిలుపునిచ్చారు. పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అధ్యక్షతన సోమవారం రాజమహేంద్రవరం సిటీ, రూరల్ నియోజక వర్గాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి, పూర్వ అధ్యక్షులు బొమ్మల దత్తు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్టం రాజ్యాంగ విరుద్ధం


షేక్ నిజాం, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్

సీటీఆర్ఐ: వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని, ప్రాథమిక హక్కులను అది ఉల్లంఘిస్తుందని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ నిజాం అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు పార్లమెంట్‌లో వ్యతిరేకంగా వైఎస్సార్ సీపీ ఓటు వేసిన విషయం విదితమేనన్నారు. మైనారిటీ సమాజానికి వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందన్నారు. ముస్లింలకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు...ఇప్పుడు వక్ఫ్ చట్టానికి మద్దతిచ్చి మరోసారి ముస్లింలను మోసం చేశారన్నారు. అన్ని మతాలలాగే ముస్లిం మతాన్ని చూడాలని, వారి ఆస్తుల విషయంలో ప్రభుత్వాల జోక్యం అనవసరమన్నారు.

నేడు జాతర

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ఆల్కాట్‌తోట నరసింహారావుపేటలోని కన్నమాంబ పేరాంటాలమ్మ జాతరను మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. దీనిలో భాగంగా ఈ నెల ఏడో తేదీ నుంచి అమ్మవారి ఘటాలను రాత్రి సమయాల్లో పురవీధుల్లో ఊరేగించామన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



కంబాలచెరువు: స్థానిక చర్చిపేట వద్ద గుర్తు తెలియని వ్యక్తి (సుమారు 45 ఏళ్లు) పడి ఉండటాన్ని స్థానికులు గమనించారు. వారి సమాచారం మేరకు ఒకటో పట్టణ పోలీసులు అక్కడకు వెళ్లి పరిశీలించగా, అతడు మృతి చెంది ఉన్నాడు. అతడి ఆచూకీకి సంబంధించి ఏ ఆధారాలు లభించకపోవడంతో మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు. ఆచూకీ తెలిసిన వారు ఒకటో పట్టణ పోలీసులను సంప్రదించాలని కోరారు.

కోరుకొండ నరసన్న ఆలయానికి రోప్‌వే

రాజానగరం: పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంలో భాగంగా రాష్ట్రంలో ఐదు ప్రధాన ప్రాంతాలలో రోప్ వేలను నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించిన పనులకు నేషనల్ హైవేస్ డీపీఆర్ తయారీకి టెండర్లు ఆహ్వానించింది. ఈ మేరకు కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంతో పాటు చిత్తూరు జిల్లాలోని బోయకొండ గంగమ్మ, కర్నూలులోని అహోబిలం దేవస్థానం, పల్నాడులోని కోటప్పకొండ, విజయవాడలోని భవానీ ద్వీపాలలో ఏర్పాటు చేయనున్నారు. కోరుకొండలోని లక్ష్మీనరసింహస్వామి కొండకు కాపవరంలోని బౌద్ధకొండకు రోప్‌వే వేసి, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే జక్కంపూడి రాజా చర్యలు తీసుకున్నారు. సంబంధిత అధికారుల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అప్పట్లోనే సర్వే కూడా చేశారు. నేటికి అవి కార్యరూపం దాల్చనున్నాయి. అయితే బౌద్ధ కొండ నుంచి కాకుండా లక్ష్మీనరసింహస్వామి ఆలయం దిగువ నుంచి కొండ పైకి ఉన్న మెట్ల మార్గానికి సమాంతరం సుమారు 0.25 కిలోమీటర్ల దూరం రోప్ వే వేసేలా ప్రతిపాదనలలో మార్పులు చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే మెట్ల మార్గం, రాజగోపురం, రంగనాథ స్వామి ఆలయ పునఃనిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, త్రిదండి చినజియర్‌స్వామిచే భూమి పూజ చేయించడం, గిరి ప్రదక్షణను ఏర్పాటు చేయడం జరిగింది.


ధవళేశ్వరంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ


అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న మాజీ ఎంపి భరత రామ్


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

అంబేడ్కర్ ఆశయాలు ఆదర్శనీయం

- మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ
- ఘనంగా బాబా సాహెబ్ జయంత్యుత్సవం
- పుష్పాంజలి ఘటించిన మాజీ ఎంపీ భరత్‌రామ్
- ఆశయాల సాధనకు కృషి చేద్దామని జక్కంపూడి రాజా పిలుపు

ధవళేశ్వరం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు ఆదర్శనీయమని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పిలుపునిచ్చారు. ధవళేశ్వరం లాక్ లైన్ క్వార్టర్స్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఇరిగేషన్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన అంబేడ్కర్ జయంతికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మోర్త పావనమూర్తి అధ్యక్షత వహించారు. బాబా సాహెబ్ విగ్రహానికి మాజీ మంత్రి వేణు, వైఎస్సార్ సీపీ నాయకుడు నక్కా రాజబాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నాయకులు జైకుమార్, ఎం.సునీల్, వాసవి, వైఎస్సార్ సీపీ నాయకులు చీపురుపల్లి చిన్న, వజ్రపు సుబ్రహ్మణ్యం, గోడి అనిల్ పాల్గొన్నారు.

చీరల పంపిణీ

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులోని అరుంధతిపేటలో జిమ్మి ఆధ్వర్యంలో, మోరంపూడి జంక్షన్‌లో చీరా రాజు ఆధ్వర్యంలో వృద్ధులకు చీరల పంపిణీ, పిడింగొయ్యిలో మద్దిల రమణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ మంత్రి వేణు హాజరయ్యారు.

- మోరంపూడిలోని ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో ఎల్ఐసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంత్యుత్సవం నిర్వహించారు. సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.సంధ్యారాణి, అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సమ్మెతం గన్నెయ్య, ప్రసాదరావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాల సాధనకు కృషి

రాజమహేంద్రవరం సిటీ: అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసి, రాజ్యాంగం ద్వారా అందరికీ సమాన హక్కులు కల్పించిన అంబేడ్కర్ ఆశయాల సాధనకు సమష్టి కృషి చేయాలని మాజీ ఎంపీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా వీఎల్ పురంలోని మార్గాని ఎస్టేట్స్‌లో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం భరత్ రామ్ మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు నిజమైన వారసుడిగా జగనన్న నిలుస్తున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో బాబా సాహెబ్ స్ఫూర్తితో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేశారన్నారు. ఈ విషయాన్ని ప్రతి వాడలో కార్యకర్తలు ప్రచారం చేయాలన్నారు. అనంతరం మోరంపూడి, లాలాచెరువు, క్వారీ మార్కెట్, కంబాలచెరువు, కోటిలింగాలపేట, గోకవరం బస్టాండ్, రామదాసుపేట, టీవీ టవర్ రోడ్డు ప్రాంతాల్లో జరిగిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు మార్తి లక్ష్మి, కానుబోయిన సాగర్, తిరగాటి దుర్గ, మార్తి నాగేశ్వరరావు, నక్కా శ్రీనగేష్, దాసి వెంకట్రావు, కాటం రజనీకాంత్, మజ్జి అప్పారావు, బిల్డర్ చిన్న తదితరులు ఉన్నారు.


అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్

సమసమాజ స్థాపన

సమసమాజ స్థాపనకు రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. అంబేడ్కర్ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోటిలింగాలపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు కానుమిల్లి వెంకన్న దొర, ఎం.పుష్పరాజు, జల్లి గిరిధర్ తదితరులు మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

- అంబేడ్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి ఆయన నివాళులర్పించారు.


ధవళేశ్వరంలో అంబేడ్కర్ విగ్రహానికి నమస్కరిస్తున్న చందన నాగేశ్వర్

- అంబేడ్కర్ స్టూడెంట్స్ యూత్ ఆధ్వర్యంలో కోటిలింగాలపేటలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీఈసీ సభ్యులు, ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బలహీన వర్గాల అభ్యున్నతి

కంబాలచెరువు: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని ఎస్పీ డి.నరసింహ కిషోర్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. అడిషనల్ ఎస్పీలు ఎంబీఎస్ మురళీకృష్ణ, ఏవీ సుబ్బరాజు, ఎల్.అర్జున్, ఎల్.చెంచి రెడ్డి, డీఎస్పీలు బి.రామకృష్ణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

- కోటగుమ్మం సమీపంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అంబేడ్కర్‌కు కార్యాలయ ఏడీ వెంకట్రాజు పుష్పాంజలి ఘటించారు. రాజమహేంద్రవరం అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్ కుమార్, కార్యాలయ ఏడీ ఛాయాదేవి, సూపరింటెండెంట్ రాజకుమారి పాల్గొన్నారు.
- ఆదిత్య డిగ్రీ కళాశాల, మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వలంటీర్లు ఉదయం 7 నుండి 8:30 వరకూ ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణంలో వ్యర్థాలను శుభ్రం చేశారు. ఆర్టీసీ డిపోలో మేనేజర్ షేక్ షబ్బుం.. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- ఆర్ట్స్ కళాశాలలో ప్రధానాచార్యులు డాక్టర్ రామచంద్ర ఆర్కే ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అంబేడ్కర్ జాతీయ పురస్కారం అందుకున్న తెలుగు అధ్యాపకురాలు కేఎం సౌందర్యవతికి అభినందనలు తెలిపారు.

నగరంలో పలుచోట్ల..

సీటీఆర్ఐ: రాజ్యాంగ రచన ద్వారా దేశానికి దశదిశా చూపించిన అంబేడ్కర్ ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారని బత్తిన సుబ్బారావు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, రాజమండ్రి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు కొనియాడారు. సింహాచలనగర్ అంబేడ్కర్ ఆటోస్టాండ్ ఆధ్వర్యంలో సోమవారం వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా ఓఎన్జీసీ రాజమండ్రి అసెట్ పూర్వ మేనేజర్ డీఎం ఆర్ శేఖర్, విజయపాల్ హాజరయ్యారు.

- పేపర్ మిల్ ఎస్సీ,ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పేపర్ మిల్ యాజమాన్యం ముఖేష్ జైన్ పాల్గొన్నారు.
- అంబేడ్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి అన్నారు. దళిత నాయకులు గడ్డం ఏసు, కాటం సంజయ్ కాంత్ (షన్) కిషోర్, ఎస్‌కే షరీఫ్, పోసి తదితరుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. గోకవరం బస్టాండ్ సమీపంలోని విగ్రహానికి నివాళి అర్పించారు.
- స్థానిక 22, 23 వార్డులలో పరిధిలోని 13వ క్లస్టర్ మున్సిపల్ శానిటరీ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి కార్పొరేషన్ ఆరోగ్యాధికారి డాక్టర్ వినూత్న హాజరయ్యారు.
- భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు కొనియాడారు. అంబేడ్కర్ ఆధునిక భారతదేశ అగ్ర శ్రేణి మేధావుల్లో ఒకరిని రాష్ట్ర జేఏసీ కార్యదర్శి, ఏపీ ఏఈఓ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డి.వేణుమాధవరావు అన్నారు. స్థానిక ఏపీ ఎన్జీవో హోంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.
- ఆజాద్ చౌక్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి రోటరీ క్లబ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ చార్టర్ ప్రెసిడెంట్ రొటేరియన్ తీగెల రాజా పూలమాల వేసి నివాళులర్పించారు.

వాడవాడలా..

కడియం: మండలంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. జేగురుపాడులో కేక్ కట్ చేశారు. అనంతరం సర్పంచ్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్ర స్టాలిన్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ కార్యదర్శి అయినవిల్లి శ్రీనివాస్‌ను సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, ఎంపీటీసీలు నాగిరెడ్డి రామకృష్ణ, ఆకుల సుధాకర్, మాజీ ఎంపీటీసీ పాలపర్తి ప్రకాష్ కుమార్, నాగిరెడ్డి వీర శివాజీ, స్థానిక నాయకులు వల్లూరి మోహనరావు, గండి స్వామి ప్రసాద్, ఫిషర్‌మెన్ సొసైటీ చైర్మన్ సాకా కిరణ్, మాజీ చైర్మన్ బళ్ల అన్నవరం, చికిలే కిషోర్, కె.సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.


జిల్లా పోలీసు కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎస్పీ నరసింహ కిషోర్


అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న షర్మిలారెడ్డి

- వేమగిరి అంబేడ్కర్ పార్కులో అంబేడ్కర్ విగ్రహానికి ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ తిలక్ కుమార్ పుష్పాంజలి ఘటించారు. పాట్టిలంకలో జైభీమ్ యూత్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు.
- దుళ్లలో అంబేడ్కర్ విగ్రహానికి సర్పంచ్ కొండపల్లి పట్టియ్య, ఎంపీటీసీ కట్టుంగ నాగరాజు, మాజీ సర్పంచ్‌లు గుర్రపు సత్యనారాయణ, దూడల నాగేశ్వరరావు, చిట్టూరి అమ్మిరాజు, మాజీ ఎంపీటీసీ ఈదర నందేశ్వరరావు పుష్పాంజలి ఘటించారు.
- వేమగిరి బుద్ధవిహారాలో మహోదయ యాజరా, కడియం పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ఎ.వెంకటేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.
- వేమగిరి గట్టుపై గల అంబేడ్కర్ విగ్రహానికి రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పూలమాలలు వేశారు.

వృద్ధులకు అన్నదానం

రాజమహేంద్రవరం రూరల్: బొమ్మూరులోని రూత్ ఓల్డేజ్ హోమ్‌లో ధవళేశ్వరానికి చెందిన మిరప రమేష్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ధవళేశ్వరం ఇన్‌స్పెక్టర్ గణేష్ ప్రారంభించారు.

- బొమ్మూరులోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి డెమో సత్యకుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. హుకుంపేటలో నక్కా విజయకుమార్, పిడింగొయ్యి జైహింద్ నగర్‌లో మాలమహానాడు మండల అధ్యక్షుడు సుందరపల్లి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

దేశం గర్వించే మేధావి

ధవళేశ్వరం: దేశం గర్వించదగిన మేధావుల్లో అగ్రగణ్యుడు అంబేడ్కర్ అని రాష్ట్ర పచ్చదనం, సుందరీకరణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వర్ అన్నారు. ధవళేశ్వరం బస్టాండ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.


ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయంలో..


మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు నివాళి


జేగురుపాడులో పుష్పాంజలి ఘటిస్తున్న స్టాలిన్ తదితరులు


రూత్ ఓల్డేజ్ హోమ్‌లో అన్నదానంలో పాల్గొన్న ధవళేశ్వరం ఇన్‌స్పెక్టర్ గణేష్

ముత్యాల పోసికుమార్‌కు సన్మానం

ధవళేశ్వరం: వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు, స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముత్యాల పోసికుమార్‌ను స్నేహితుల ఆత్మీయ సమ్మేళనంలో ఘనంగా సన్మానించారు. సర్ ఆర్థర్ కాటన్ జిల్లా పరిషత్ బాలురోన్నత పాఠశాల 1997–98 బ్యాచ్ విద్యార్థులు ధవళేశ్వరంలోని పీవీఆర్ స్టేడియం వద్ద కలుసుకున్నారు. అలనాటి మిత్రుల్లో ఒకరైన పోసికుమార్‌ను స్నేహితుల బృందం ఘనంగా సన్మానించింది. కార్యక్రమ నిర్వాహకుడు సుంకర భూషేంద్ర కుమార్ మాట్లాడుతూ పోసికుమార్‌ను సన్మానించడం స్నేహితులుగా తామంతా గర్విస్తున్నామన్నారు. ప్రతి నిత్యం 50మందికి నిత్యాన్నదానం చేస్తూ పోసికుమార్ ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం అలనాటి సంఘటనలు గుర్తుచేసుకొని సరదాగా గడిపారు. ప్రతి ఏటా కలుసుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అల్లంపల్లి రామకృష్ణ, ఓటీపి ప్రసాద్, ఉల్లి శ్రీనివాస్, గుంపుల శ్రీనివాసు పాల్గొన్నారు.



ముత్యాల పోసికుమార్‌ను సన్మానిస్తున్న మిత్రులు

ఘనంగా అంబేడ్కర్ ఉత్సవ ర్యాలీ

రాజమహేంద్రవరం సిటీ: అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించడానికి ఐక్యతా ర్యాలీలు ఉత్సాహాన్ని నింపడంతో పాటు జై భీమ్ సమాఖ్య నినాదాన్ని బలపరుస్తాయని ఏపీ ఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ కె.తిలక్ కుమార్ అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా సోమవారం సాయంత్రం జరిగిన ఉత్సవ ర్యాలీని తిలక్ కుమార్, డాక్టర్ కోమలి దంపతులు జెండా ఊపి ప్రారంభించారు. అంబేడ్కర్ సేవా కేంద్రం, ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో క్వారీ మార్కెట్‌లోని అంబేడ్కర్ సెంటర్ నుంచి గోకవరం బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ సెంటర్ వరకూ ర్యాలీ సాగింది. గోకవరం బస్టాండ్ దగ్గర జరిగిన జరిగిన సమావేశానికి అంబేడ్కర్ సేవాకేంద్రం చైర్మన్ లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు అధ్యక్షత వహించారు. ర్యాలీ కన్వీనర్ అజ్జరపు వాసు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలో ఐక్యత సాధించడానికి ఏటా వన సమారాధన, ఉత్సవ ర్యాలీ, రాజ్యాంగ పరిరక్షణ దినాలను ఘనంగా జరుపుతున్నామన్నారు.


ర్యాలీలో పాల్గొన్న నాయకులు

సమాజ శ్రేయస్సుకు రోటరీ క్లబ్ కృషి


అవసరార్థులకు వితరణ చేస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

రాజమహేంద్రవరం సిటీ: సమాజంలో అవసరార్థులను గుర్తించి, వారికి సేవలు, ఆర్థిక సాయం అందించడంతో రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ ముందంజలో ఉంటుందని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ మల్ల వెంకటేశ్వరరావు అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ రాజమండ్రి రివర్ సిటీ అధ్యక్షుడు నాళం నరసింహారావు అధ్యక్షతన సోమవారం క్లబ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గత 9 నెలలలో రోటరీ అందించిన వైద్య, విద్యాభివృద్ధి సేవల వివరాలు వెల్లడించారు. గవర్నర్, అధ్యక్షుల చేతుల మీదుగా మహిళలకు మూడు కుట్టు మెషీన్లు, అంధ విద్యార్థులకు కొత్త డిజిటల్ టెక్నాలజీతో రూపొందించిన ఆరు కళ్లద్దాలు, ఆశ్రయ వికలాంగుల సంస్థకు నగదు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం


సమావేశంలో మాట్లాడుతున్న అక్కినేని వనజ

ప్రకాశం నగర్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై దశల వారీగా పోరాటం చేస్తామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ అన్నారు. తాడితోట శాఖ సోమవారం ఏర్పాటు చేసిన రాజకీయ ప్రచార జాతా ముగింపు సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించి, కార్మికుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కేంద్రంలో నియంతృత్వ పాలన సాగిస్తున్న మోదీ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలవబడం సిగ్గుచేటు అని విమర్శించారు. సమావేశంలో కె.రాంబాబు, నగర కార్యదర్శి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

సినిమాకు స్పందన అద్భుతం

- ప్రేక్షకుల ఆనందాన్ని వీక్షించడానికే వచ్చాం
- 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి' హీరో ప్రదీప్ మాచిరాజు
- కుమారి థియేటర్‌లో చిత్ర బృందం సందడి

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ప్రేక్షకులను నవ్వించడానికి చేసిన ప్రయత్నం ఫలించి, సినిమాకు అద్భుత స్పందన లభిస్తోందని 'అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి' హీరో ప్రదీప్ మాచిరాజు ఆనందం వ్యక్తం చేశారు. ప్రేక్షకుల ఆనందాన్ని స్వయంగా చూడటానికే థియేటర్లకు వస్తున్నామన్నారు. ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి నితిన్ – భరత్ దర్శకత్వం వహించారు. చిత్ర విజయోత్సవ యాత్రలో భాగంగా స్థానిక కుమారి థియేటర్‌కు మ్యాట్నీషో సమయంలో సోమవారం చిత్ర బృందం విచ్చేసింది. వారికి డప్పు వాయిద్యాల నడుమ చిత్రాన్ని పంపిణీ చేసిన మైత్రి ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్ ఉదయ్ రాణా, సత్తి రెడ్డి సాదర స్వాగతం పలికారు.



విలేకరులతో మాట్లాడుతున్న హీరో ప్రదీప్, చిత్రంలో హీరోయిన్ దీపిక, దర్శకులు నితిన్, భరత్

ఈ సందర్భంగా ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి ప్రేక్షకులతో మాట్లాడారు. సినిమాను ఆదరిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం థియేటర్ ఆవరణలో ప్రదీప్ మాచిరాజు మీడియాతో మాట్లాడుతూ సినిమాను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తున్నారని, సినిమాలో కామెడీ బాగుందని అందరూ మెచ్చుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ పిల్లలతో సహా సినిమాకు వచ్చి వీక్షించాలని కోరారు. త్వరలో మరో మంచి ప్రాజెక్ట్ తో వస్తామని ప్రదీప్ చెప్పారు.దర్శకులు నితిన్ – భరత్ మాట్లాడుతూ కథ, మాటలు రాసుకున్నట్టుగానే సినిమా తీశామని, ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వస్తోందన్నారు.

శాస్త్రీయ విద్య కోసం పోరాడుదాం

కంబాలచెరువు: ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఉద్యమ నిర్మాత జార్జి రెడ్డి వర్ధంతి సభ, కొవ్వొత్తుల ర్యాలీని సోమవారం నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక మహిళా కళాశాల జంక్షన్ వద్ద విద్యార్థులు.. శాస్త్రీయ విద్య కోసం పోరాడుదాం, జోహార్ జార్జి రెడ్డి, పీడీఎస్‌యూ జిందాబాద్ అని నినాదాలు చేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కె.భాను ప్రసాద్, పట్టణ కార్యదర్శి దినేష్



కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు